www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 28 మార్చి 2024
5
పశ్చిమ గోదావరి



రెండు పూటలా పాఠశాలలు నడిపితే చర్యలు
డిఇఒ వెంకటరమణ

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 18వ తేదీ నుంచి ఒంటి పూట బడులు నిర్వహించడం జరుగుతుందని, వచ్చే నెల 23వ తేదీ వరకు ఇవి కొనసాగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒంటి పూట బడుల నిర్వహణపై ప్రభుత్వ ఆదేశాలను జిల్లాలోని కొన్ని ప్రయివేటు పాఠశాలలు ఉల్లంఘించి రెండు పూటలా తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఆయా ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవిధమైన ముందస్తు సమాచారం ఇవ్వకుండా సంబంధిత పాఠశాల ప్రభుత్వ గుర్తింపును రద్దు చేస్తామని ప్రకటించారు.

అమ్మో.. అంత ఖర్చా..!

- ఎన్నికల ఖర్చుపై అభ్యర్థుల్లో ఆందోళన
- రోజుకు ప్రచార ఖర్చు రూ.ఆరు లక్షలకుపైనేనంటూ గుబులు
- ఎన్నికలకు ఎక్కువ గడువు ఉండటంతో దిక్కుతోచని స్థితి
- ప్రచారానికే దాదాపు రూ.నాలుగు కోట్లు అంటూ లెక్కలు
- ప్రచార షెడ్యూల్‌లో అందుకే విరామాలు
- గత ఎన్నికల కంటే రూ.10 కోట్లు అదనపు ఖర్చంటూ ఆవేదన



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల ఖర్చుపై అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. పోలింగ్‌కు సమయం ఎక్కువగా ఉండటంతో ఎన్నికల ప్రచారానికే భారీగా ఖర్చు పెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో ఖర్చును ఎలా తగ్గించుకోవాలో తెలీక అభ్యర్థులంతా తలలు పట్టుకుంటున్నారు. ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. నాలుగో విడతలో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదల కానుంది. మే 13న పోలింగ్ జరగనుంది. గతంలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు తొలి విడతలోనే జరిగేవి. మార్చి పదో తేదీకి అటుఇటుగా షెడ్యూల్ విడుదలవ్వగా ఏప్రిల్ 16వ తేదీలోపు ఎన్నికల ప్రక్రియ ముగిసేది. గత ఎన్నికలతో పోల్చుకుంటే దాదాపు నెల రోజులు ఎన్నికల ప్రక్రియ వెనక్కి వెళ్లింది. చాలామంది అభ్యర్థులు ఎన్నికల షెడ్యూల్ రాకుండానే ప్రచారం ప్రారంభించారు. షెడ్యూల్ వచ్చిన తర్వాత రెండు నెలల వ్యవధి రావడంతో భారీగా ఖర్చయ్యే పరిస్థితి ఏర్పడటంతో అంతా విలవిల్లాడుతున్నారు. జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు, రెండు లోకసభ స్థానాలు ఉన్నాయి. అభ్యర్థులంతా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ మందీమార్బలంతో ఇంటింటికీ ప్రచారం సాగిస్తున్నారు. తక్కువగా లెక్కించినా ప్రచార ఖర్చు రోజుకు రూ.ఐదు నుంచి రూ.ఆరు లక్షలు వరకూ అవుతున్నట్లు అభ్యర్థులు లెక్కలు చెబుతున్నారు. భోజనాలు, మద్యం, డీజిల్ ఇతర ఖర్చులు భారీగా అవుతున్నట్లు చెబుతున్నారు. షెడ్యూల్ విడుదలైన తర్వాత పోలింగ్ సమయానికి దాదాపు రెండు నెలలు వ్యవధి రావడంతో ప్రచార ఖర్చు నిమిత్తమే దాదాపు రూ.నాలుగు కోట్లు కానున్నట్లు అభ్యర్థులు మదనపడుతున్నారు. గత ఎన్నికల కంటే ప్రచార ఖర్చు నిమిత్తమే రూ.రెండు కోట్లుపైనే అదనంగా వెచ్చించాల్సి వస్తుందని నలిగిపోతున్నారు. ఈ ఖర్చు కాకుండా ఎన్నికల ముందు నగదు పంపిణీ, తాయిలాలకు అయ్యే ఖర్చుపై లెక్కలు వేసుకుంటూ అభ్యర్థులు అదిరిపడుతున్నారు. ఒక్కో నియోజకవర్గంలో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకూ ఓటర్లున్నారు. ఓటుకు రూ.వెయ్యి పంపిణీ చేస్తే రూ.20 కోట్లు, రూ.రెండు వేలు పంపిణీ చేస్తే రూ.40 కోట్లు అవుతుందని, తక్కువగా లెక్కించినా ప్రధాన పార్టీలకు చెందిన ఎంఎల్ఎ అభ్యర్థులు రూ.50 కోట్లకుపైగా ఖర్చు చేయాల్సి ఉంటుందని గుబులు చెందుతున్నారు. టిక్కెట్ రాకపోతే ఒక బాధ, వస్తే ఇంకోబాధ అంటూ అభ్యర్థులు తీవ్ర ఆవేదనకు గురువుతున్నారు. ఖర్చును తగ్గించుకునేందుకు పలువురు అభ్యర్థులు ప్రచార షెడ్యూల్‌లో విరామం ప్రకటిస్తున్న పరిస్థితి ఉంది. ఇతర పనుల పేరుతో ప్రచారానికి బ్రేక్ ఇస్తూ ఖర్చు తగ్గించుకునే ప్రణాళికతో ముందుకెళ్తున్నారని స్పష్టమవుతోంది. నగదు పంపిణీలోనూ సాధ్యమైనంత మేర ఖర్చు తగ్గించుకోవాలనే ఆలోచనలకు పదును పెడుతున్నట్లు తెలుస్తోంది.

అసంతృప్తులను బుజ్జగించేందుకు నజరానాలు..!

టిడిపి, జనసేన పొత్తుతో ఎన్నికల బరిలో నిలిచాయి. దీంతో అత్యధిక నియోజకవర్గాల్లో టిక్కెట్ ఆశించి భంగపడిన అభ్యర్థులతోపాటు ముఖ్యమైన నాయకులు సైతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో టిక్కెట్ వచ్చిన అభ్యర్థులు ఆయా పార్టీల్లోని అభ్యర్థులను, కేడర్‌ను కలుపుకుని ముందుకెళ్లేందుకు నానా తంటాలు పడుతున్నారు. గతంలో టిక్కెట్ ఆశించిన అభ్యర్థికి, ఇతర నాయకులకు సైతం భారీగా నజరానా ముట్టజెబితే తప్ప వెనక్కి తగ్గడం లేదని సమాచారం. దీంతో టిడిపి, జనసేనలోని అభ్యర్థులకు ఈ ఖర్చు మరింత అదనపు భారంగా మారినట్లు చర్చ నడుస్తోంది. అధికార పార్టీ వైసిపి గెలుపు కోసం భారీగా ఖర్చు పెట్టేందుకు సిద్ధమైందనే ప్రచారం నడుస్తోంది. అభ్యర్థులకు ముందుగానే దీనిపై దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నికల షెడ్యూల్ రాకముందే చాలామంది అధికార పార్టీ అభ్యర్థులు మహిళలకు, వాలంటీర్లకు, డ్వాక్రా సిఎలకు ఇలా పలువురు ఉద్యోగులకు బహుమతుల పేరుతో భారీగా ఖర్చు చేసిన పరిస్థితి ఉంది. నగదు పంపిణీ సైతం పెద్దఎత్తున సాగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దీంతో అనుకున్నదానికంటే ఈసారి ఎన్నికల్లో భారీగా ఖర్చవుతుందని అన్ని పార్టీల అభ్యర్థులూ లబోదిబోమంటున్నారు.

అనుమతుల పేరిట అడ్డంకులు..!


- ఇంటింటా ప్రచారానికి, కరపత్రాల పంపిణీకి అనుమతులపై విస్మయం
- ఎన్నికల సంఘం నిబంధనలపై అన్ని పార్టీలూ అభ్యంతరం
- తెలంగాణ ఎన్నికల్లో లేని నిబంధన ఇప్పుడెలా పెట్టారని ఆందోళన

ప్రజాశక్తి - భీమవరం

ఎన్నికల్లో ఇంటింటా ప్రచారానికి, కరపత్రాల పంపిణీకి అనుమతులు తప్పనిసరని ఎన్నికల సంఘం నిబంధనలు విధించింది. గతంలో ఎన్నడూ లేని నిబంధనలు పెట్టారంటూ వైసిపి, టిడిపి, సిపిఎం, కాంగ్రెస్, బిజెపి ఇలా అన్ని పార్టీలూ తీవ్ర అభ్యంతరం చెబుతున్నాయి. అనుమతులు తీసుకోవడం సాధ్యం కాదని తేల్చిచెప్పాయి. ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో లేని నిబంధన ఇక్కడ ఎన్నికల్లో పెట్టడం సరైనది కాదని స్పష్టం చేశాయి.

ఈ నెల 16న ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తోంది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ప్రధానంగా రాజకీయ పార్టీలపై కేంద్రీకరించిన ఎన్నికల సంఘం సవాలక్ష నిబంధనలు విధించింది. సభలు, సమావేశాలు, ర్యాలీలు వంటి వాటితోపాటు ఇంటింటా ప్రచారం, కరపత్రాల పంపిణీకి ముందస్తు అనుమతులు తీసుకోవాలని నిబంధన పెట్టడంపై రాజకీయ పక్షాలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కరపత్రాల పంపిణీ, ఇంటింటి ప్రచారానికి సువిధ యాప్ ద్వారా 48 గంటలు ముందుగా సంబంధిత రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. ఇంటింటా ప్రచారానికి, కరపత్రాలు పంపిణీకి అనుమతులు, పార్టీ కార్యాలయాల వద్ద ఎప్పటి నుంచో ఉంటున్న జెండాలు, బ్యానర్ల తొలగింపు వంటి నిబంధనలు గతంలో ఎన్నడూ లేవని రాజకీయ పక్షాలు స్పష్టం చేస్తున్నాయి. ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లోనూ ఇటువంటి నిబంధనలు ఏమీ లేవని గుర్తు చేస్తున్నాయి. పార్టీ కార్యాలయాలు, అభ్యర్థుల కార్యాలయాల్లో కూడా బ్యానర్లు, హోర్డింగులు పెట్టుకునేలా అనుమతించాలని రాజకీయ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ అభ్యంతరాలపై ఎన్నికల సంఘం ఏ విధంగా స్పందిస్తుందో వేచిచూడాలి.


పున:పరిశీలించాలి



బి.బలరాం, సిపిఎం జిల్లా కార్యదర్శి

ఎన్నికల్లో కరపత్రాల పంపిణీకి, ఇంటింటా ప్రచారానికి కూడా 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్న నిబంధనలను పున: పరిశీలించాలి. ఈ నిబంధన అమలు ఆచరణ సాధ్యం కాదు. పార్టీ కార్యాలయాల దగ్గర ఏర్పాటు చేసిన జెండా పోల్స్, బ్యానర్లు తొలగించకుండా ఆదేశాలివ్వాలి. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు చీరలు, గిఫ్టులు, కంచాలు వంటివి యథేచ్ఛగా పంపిణీ చేస్తున్నా ఎన్నికల సంఘం అడ్డుకోకపోవడం బాధాకరం. ఎన్నికల సంఘం విధించిన నిబంధనలు సడలించాలి. స్వేచ్ఛగా ప్రచారం చేసుకునేందుకు అవకాశం కల్పించాలి.

ఆచరణ సాధ్యం కాదు



చెరుకువాడ శ్రీరంగనాథరాజు, వైసిపి జిల్లా అధ్యక్షులు

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల సంఘం నిబంధనలను విధించడం దారుణం. తెలంగాణ ఎన్నికల్లో లేని నిబంధన ఇక్కడ ఏ విధంగా పెట్టారో అర్థం కావట్లేదు. ఇంటింటికి తిరిగి ప్రచారం చేసుకోవడానికి, కరపత్రాలు పంచడానికి కూడా ముందస్తు అనుమతులు తీసుకోవాలనేది ఆచరణ సాధ్యం కానిది. కేంద్ర ఎన్నికల కమిషన్ కూడా ఈ తరహా ఆంక్షలు పెట్టలేదు.

ఎన్నికల సంఘ నిర్ణయం సరైంది కాదు



తోట సీతారామలక్ష్మి, టిడిపి జిల్లా అధ్యక్షురాలు

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలనుకోవడం అభినందనీయం. ఎన్నికల సంఘం నిర్ణయాలు కొన్నింటిని స్వాగతిస్తున్నప్పటికీ ఇంటంటా ప్రచారానికి, కరపత్రాల పంపిణీకి అనుమతులు తీసుకోవాలనే నిర్ణయం సరైంది కాదు. ఎన్నికల కమిషన్ కూడా అధికార పార్టీ పట్ల ఒకలా, ప్రతిపక్ష పార్టీల పట్ల మరోలా వ్యవహరించడం దారుణం. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

కొత్త నిబంధనలు దారుణం..



సిహెచ్.చంద్రశేఖర్, జనసేన జిల్లా కార్యదర్శి

ప్రస్తుత ఎన్నికల్లో ఎన్నికల సంఘం కొత్తగా నియమ నిబంధనలు పెట్టడం దారుణం. వీటికి జనసేన పూర్తి వ్యతిరేకం. ఇంటింటా ప్రచారానికి, కరపత్రాల పంపిణీకి ముందస్తు అనుమతి తీసుకోవాలనడంలో అర్థం లేదు. గతంలో ఎన్నడూ లేనిది ఈసారి ఎందుకు పెట్టినట్లు. రాజకీయ పార్టీలను, అభ్యర్థులను ముప్పుతిప్పలు పెట్టడానికే లేనిపోని నిబంధనలు పెడుతున్నారు. ఇది సరైనది కాదు మరోసారి ఆలోచిస్తే బాగుంటుంది.

ఇష్టారీతిగా జగన్ పాలన

'నిజం గెలవాలి' యాత్రలో నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రజల సమస్యలు పట్టించుకోకుండా జగన్ సర్కార్ ఇష్టారీతిగా పాలన సాగిస్తుందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి అన్నారు. 'నిజం గెలవాలి' పేరుతో చంద్రబాబు అరెస్టయిన సమయంలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాల పరామర్శలో భాగంగా ఆమె బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పర్యటించారు. పెదతాడేపల్లిలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబి, నాయకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం కుంచనపల్లిలో తాడేపల్లి శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట తాడేపల్లిగూడెం జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, తణుకు టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ, టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఉన్నారు. అనంతరం పెంటపాడు మండలం పడమర విప్పర్రులో కోడే అప్పారావు కుటుంబాన్ని పరామర్శించారు.


భరోసా పత్రం అందజేస్తున్న భువనేశ్వరి

ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వాసుపత్రుల్లోనే నూరు శాతం ప్రసవాలకు వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో మాతృమరణాలపై కమిటీ సభ్యులతో కలిసి సంబంధిత ప్రభుత్వ, ప్రయివేటు వైద్యాధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు, బాధితులు వారి కుటుంబ సభ్యులతో ఆయన సమీక్షించారు. ప్రసూతి మాతృ మరణాలు జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో వీల్లేదని, ముందస్తుగా వారి ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన వైద్యం అందించాలని ఆదేశించారు. గర్భం దాల్చిన నాటి నుండి వారికి అందుతున్న పోషణపై ప్రతి 15 రోజులకు ఒకసారి ఐసిడిఎస్ సిబ్బందితో సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను ఆదేశించారు. ప్రసూతి మహిళను అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యానికి తరలించే సందర్భంలో అంబులెన్స్ రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని తన దృష్టికి వచ్చిందని, వీటి నియంత్రణకు ఒక సమావేశం ఏర్పాటు చేసి కిలోమీటర్ల వారీగా రేటును నిర్ధారిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ డి.సుధాలక్ష్మి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కీర్తికిరణ్, జిల్లా ఐసిడిఎస్ అధికారి బి.సుజాతరాణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ వాకపల్లి ప్రసాద్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ముగిసిన పదో తరగతి పరీక్షలు
సాంఘిక శాస్త్రం పరీక్షకు 20,752 మంది హాజరు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఈ నెల 18న ప్రారంభమైన ఈ పరీక్షలు 27వ తేదీ వరకు సాగాయి. పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లావ్యాప్తంగా 96.9 శాతం హాజరు నమోదైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. ఈ పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులూ నమోదు కాలేదని వెల్లడించారు. బుధవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు 21,511 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 20,752 మంది విద్యార్థులు హాజరయ్యారు. 759 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 96.47 శాతం హాజరు నమోదైంది.

మొగల్తూరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోషల్ పరీక్ష ఆరు కేంద్రాల్లో బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు ఎంఇఒ యు.శ్యామ్యూల్ జాన్ తెలిపారు. పరీక్షలకు 810 మంది విద్యార్థులకు గాను 780 మంది హాజరయ్యారని, 30 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు 56 మంది విద్యార్థులకు గాను 20 మంది హాజరయ్యారని, 30 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కె.వెంకటరమణ పర్యవేక్షణలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

ఉండి : బుధవారం మండలంలో నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు 691 మంది విద్యార్థులకు గాను 639 మంది హాజరయ్యారని, 52 మంది గైర్హాజరయ్యారని ఎంఇఒ బొల్లిపో జ్యోతి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.

పెనుగొండ : పదో తరగతి పరీక్షలు మండలంలోని 7 పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్నాయని ఎంఇఒ సుభాకర్ తెలిపారు. బుధవారం సోషల్ పరీక్ష నిర్వహించగా మొత్తం 1191 మంది విద్యార్థులకు గాను 1027 మంది హాజరయ్యారని, 164 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

నరసాపురం : పదో తరగతి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ పి.పుష్పరాజ్యం తెలిపారు. బుధవారం జరిగిన సోషల్ పరీక్షకు సంబంధించి మొత్తం 1,765 మంది విద్యార్థులకు గాను 1,725 మంది హాజరయ్యారు. 40 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

నూతన అధ్యాయానికి నాంది పలకాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థులు విభిన్న ఆలోచనలతో నూతన అధ్యాయానికి నాంది పలకాలని వాల్‌మార్ట్ గ్లోబల్ టెక్నాలజీస్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజినీర్ (బెంగుళూర్) రితికుమారి సూచించారు. ఏపి నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో సంస్థలోని కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ అసోసియేషన్ సహకారంతో 'గీక్ స్పీక్ ఎక్స్‌ప్లోరింగ్ ద ఎస్‌టిఇ ట్రెండ్స్' అనే అంశంపై బుధవారం సాయంత్రం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రితికుమారి మాట్లాడుతూ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయటం వల్ల సాంకేతిక నైపుణ్యాలు పెరగడంతోపాటు విద్యార్థుల ఆలోచనా విధానం కూడా మెరుగుపడుతుందన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త సాంకేతికతలు ఆవిష్కృతమవుతున్నాయని, వాటిపై పట్టు సాధించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ముందుగా ఆచార్యులు రితి కుమారికి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జిబి.వీరేష్‌కుమార్, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ హిమబిందు, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శేషాద్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ప్రభావతి, సిఎస్ఇ అసోసియేషన్ కార్యదర్శి ఈశ్వర్ అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.


రితి కుమారికి మెమెంటో అందజేస్తున్న నిర్వాహకులు

పెండింగ్ ఫారం-7, 8ను త్వరగా పరిష్కరించాలి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా

ప్రజాశక్తి - భీమవరం

పెండింగ్‌లో ఉన్న ఫారం-7, 8ని త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుంచి ఎన్నికల అధికారులతో పెండింగ్‌లో ఉన్న ఫారం- 7, 8 దరఖాస్తుల పరిష్కారం, రాజకీయ పార్టీలకు అనుమతుల జారీ, సి.విజిల్ ద్వారా అందే ఫిర్యాదుల పరిష్కారం, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్, తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్, జెసి సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు తీరును, సి.విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించిన కేసులు వివరించారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆర్.విక్టర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గాప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సన్యాసిరావు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా ఉంటే కలెక్టర్‌కు రిపోర్టు చేస్తా
ఇన్‌ఛార్జి ఎంపిడిఒ విజయసారధి

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలో వేసవి తాగునీటి యాక్షన్ ప్లాన్ అమలులో అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ విజయసారధి అన్నారు. వేసవి తాగునీటి యాక్షన్ ప్లాన్ సమీక్షా సమావేశాన్ని బుధవారం ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, ఎన్ఆర్ఇజిఎస్, సచివాలయ కార్యదర్శులతో ఆయన సమీక్షించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండా యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. వేసవి వస్తున్నా తాగునీటికి ఇబ్బందులు రాలేదని నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. తాగునీటి చెరువులను పూర్తిగా నింపుకోవాలన్నారు. ఒక నిర్దిష్ట సమయంలో తాగునీరు సరఫరా చేస్తూ నీటి కొరత అధిగమించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతి 15 రోజులకొకసారి ఒహెచ్ఆర్, సంపు, ఫిల్టర్‌బెడ్‌లు క్లీన్ చేయాలన్నారు. ఒహెచ్ఆర్‌ల వద్ద నీటి సరఫరా, క్లీనింగ్‌కు సంబంధించి రికార్డు నిర్వహించాలన్నారు.


వీరవాసరంలో తాగునీటి యాక్షన్ ప్లాన్‌పై సమీక్షిస్తున్న ఎంపిడిఒ

నమ్ముకున్న కేడర్‌కు నష్టం జరగదు : కొత్తపల్లి

ప్రజాశక్తి - నరసాపురం

తనను నమ్ముకున్న కేడర్‌కు ఎటువంటి నష్టం జరగదని మాజీమంత్రి, జనసేన నేత కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. బుధవారం సాయంత్రం తన స్వగృహంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రసాదరాజు, నాయకర్ ఒకేలా ఉండరన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి శ్రీనివాసవర్మ, జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కొత్తపల్లి జానకీరాం కూడా పాల్గొన్నారు.

ప్రజల మధ్యే ఉంటా.. ఆదరించి గెలిపించండి
ఉండి స్వతంత్ర అభ్యర్థి శివరామరాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

నిత్యం ప్రజల మధ్యలో ఉంటానని ఆదరించి తనను గెలిపించాలని ఉండి మాజీ ఎంఎల్ఎ, స్వతంత్ర అభ్యర్థి వేటూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) కోరారు. పాలకోడేరులో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాటాడుతూ పదేళ్ల పాటు ఎంఎల్ఎగా పనిచేసే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు ఎంతో సేవ చేశారని చెప్పారు. రైతులకు, ప్రజలకు, మహిళలకు, యువతకు అందుబాటులో ఉండే వ్యక్తినని వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ముందుకొస్తున్నానని, తనను గెలిపించే బాధ్యతంతా తీసుకోవాలని కోరారు. నియోజవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మరోసారి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, శివరామరాజు, భూపతిరాజు రాంబాబు, శ్రీనివాసరాజు, రవి రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శివరామరాజు

ధాన్యం కొనుగోలుపై శిక్షణ

ప్రజాశక్తి - వీరవాసరం

ధాన్యం కొనుగోలుపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటాఎంట్రీ ఆపరేటర్లు, కస్టోడియన్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి జెడి.వెంకటేశ్వరరావు పాల్గొని ధాన్యం కొనుగోళ్లలో అనుసరించాల్సిన నిబంధనలు, సూచనల గురించి వివరించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుభీల దేవి, మండల వ్యవసాయాధికారి బిన్నీ బాబు, మండల కో ఆపరేటివ్ అధికారి వసుంధర పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫ్లెక్సీ చించినవారిని శిక్షించాలి

ఆచంట:పెనుమంచిలి తూర్పుగరువు పంట కాలువ వంతెనకు ఆనుకొని ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఫ్లెక్సీని గుర్తుతెలియని దుండగులు చించివేయడం దారుణమని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు (వెన్నయ్య వర్గం) నేస్సేటి పుష్పరాజ్ అన్నారు. ఈ చర్యను నిరసిస్తూ బుధవారం దళితులు ఫ్లెక్సీ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పెనుగొండ సిఐ రజనీ కుమార్, ఎస్ఐ రాజకుమార్ అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. తక్షణం ఫ్లెక్సీ చించేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే తరహాలో మూడు నెలల క్రితం కూడా అంబేద్కర్ ఫ్లెక్సీని చించివేశారని తెలిపారు. అయినా వారిని పట్టుకోలేకపోయారని, ఇదే అదునుగా మరోసారి చించివేయడం హేయమైన చర్య అన్నారు. దీనిపై సిఐ రజనీకుమార్ మాట్లాడారు. దుండగులను గుర్తించి కేసు నమోదు చేస్తామని, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కోలాట ప్రసాద్ రావు, పెనుమంచిలి గ్రామ అధ్యక్షులు మనుకొండ వెంకట్ రావు, పెనుమంచిలి మండల అధ్యక్షుడు కుసుమే వెంకటేశ్వరరావు ,ఆచంట మండల కార్యదర్శి కోరం రాహుల్ పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొడుతున్నారు : చెరుకువాడ

ఆచంట:ఆచంట నియోజకవర్గంలో ప్రజల మధ్య టిడిపి నాయకులు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఎంఎల్ఎ, వైసిపి అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు విరుచుకుపడ్డారు. పెనుమంచిలి శివారున అంబేద్కర్ ఫ్లెక్సీ చింపేసి ఉద్రిక్త పరిస్థితులు కల్పించడంపై బుధవారం ఆయన తీవ్రంగా ఖండించారు. పెనుమంచిలిలో అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. పెనుమంచిలిలో ప్రచారం ఉన్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు కల్పించాలని కుట్ర పన్నారని విమర్శించారు. వీటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి గణేషుల శేషవేణి సుబ్బారావు, ఉప సర్పంచి గంటి వెంకట మహాలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

విజయవాడ ప్రత్యేక న్యాయవాదిగా శోభన లక్ష్మి

పాలకొల్లు:విజయవాడ సిబిఐ కోర్టులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పోలిశెట్టి (గంధం) శోభనలక్ష్మి నియమితులయ్యారు. విజయవాడ సిబిఐ కోర్టులో ఆమె విధులు నిర్వహిస్తారు. ఆమె గతంలో హైదరాబాద్ సిబిఐ కోర్టులో కూడా పబ్లిక్ ప్రాసిక్యూటర్, పాలకొల్లులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, ఫ్రీ లీగల్ ఎయిడ్ కౌన్సెలర్, ఫుడ్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ గా పలు ఉద్యోగాల్లో సమర్థవంతంగా పని చేశారు. ఆమె నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆమె భర్త జివి సుబ్బారావు, ఆమె తండ్రి లేటు పోలిశెట్టి నాగేశ్వరరావు కూడా పాలకొల్లులో ప్రముఖ న్యాయవాదులుగా పేరుగాంచారు.

లయన్స్, ఆదర్శ క్లబ్ ఆధ్వర్యాన వైద్య శిబిరం

ఆకివీడు:ప్రజల అవసరాలు తెలుసుకొని వాటిని తీర్చడమే తమ లక్ష్యమని లయన్స్ రీజనల్ ఛైర్మన్ దాట్ల రామరాజు అన్నారు. లయన్స్, ఆదర్శ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి సహకారంతో బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ హాల్లో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్సి రామరాజు ప్రారంభించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్థోపెడిక్, గైనకాలజిస్టు, చర్మవ్యాధులు, జనరల్ సర్జరీ తదితర వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి శిబిరంలో ఇసిజి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వివి.కృష్ణంరాజు, కార్యదర్శి కోశాధికారి రమేష్, ఆదర్శ ఆలయ స్కూల్ అధ్యక్షులు మోటిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

తాడేపల్లిగూడెం:తాడేపల్లిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అజెండా, చర్చలు లేకుండానే సాదాసీదాగా ముగిసింది. మండల పరిషత్ అధ్యక్షురాలు పునుకుమాటి శేషులత అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సార్వత్రిక ఎన్నికల నియమావళి కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు, బడ్జెట్, గ్రామాల్లో సమస్యల అంశాలను చర్చించే అవకాశం లేనందున సమావేశంలో గంట సమయం ఏవిధమైన అంశాలు చర్చించకుండానే సమావేశం ముగిసినట్లు ఎంపిడిఒ ఎస్ఎస్.శర్మ తెలిపారు.కోరంకు సంబంధించిన ఎంపీటీసీలు సర్పంచులు రావడంతో కొరం పూర్తిగా గానే సమావేశం ప్రారంభించారు. 90 రోజులకోసారి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించాలన్న నిబంధనల మేరకు సమావేశాన్ని నిర్వహించినట్లు ఎండిఒ తెలిపారు. పలు గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపిటిసిలు, వివిధ విభాగాలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. కేవలం 12 మంది మాత్రమే సర్పంచులు, ఎంపిటిసిలు హాజరవ్వడం గమనార్హం. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు ముత్యాల ఆంజనేయులు, వ్యవసాయ శాఖ ఎడిఎ పి.మురళీకృష్ణ, తహశీల్దార్ టి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

రామేశ్వరస్వామికి రూ.4.56 లక్షల ఆదాయం

ఆచంట:ఆచంట రామేశ్వరస్వామి దేవస్థానంలో శివరాత్రి సందర్భంగా యాత్రికులు హుండీలో వేసిన ఆదాయాన్ని పాలకొల్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.రంగరాజన్ ఆధ్వర్యంలో బుధవారం లెక్కించారు. మొత్తం రూ.4 లక్షల 56 వేల 420 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామచంద్ర కుమార్ తెలిపారు.

ఎస్సిలకు జగన్ ద్రోహం : నిమ్మల సూర్యకుమారి

పాలకొల్లు రూరల్:సిఎం జగన్ ఎస్సిల అభివృద్ధి, సంక్షేమం పట్టించుకోకుండా తీరని ద్రోహం చేశాడని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు సతీమణి సూర్యకుమారి అన్నారు. పెదగరువులో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నిమ్మల రామానాయుడును గెలిపించాలని కోరుతూ ఆమె టిడిపి, జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సూర్యకుమారిమాట్లాడుతూ ఎస్సిలకే అధిక ప్రాధాన్యతిస్తూ పనిచేసే రామానాయుడుకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భూపతి పెద్దిరాజు, భూపతి సుబ్బారావు, భూపతి సుబ్బన్న, శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

ఆకివీడు : ప్రస్తుత టిడిపి అభ్యర్థి, ఎంఎల్ఎ మంతెన రామరాజు సతీమణి మంతెన సుష్మ బుధవారం పట్టణంలో మూడు, నాలుగు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు బొట్లు పెట్టి ఓట్లు అభ్యర్థించారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించి ఆకట్టుకోవడం విశేషం.

5 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

తణుకు:తణుకు నుంచి కాకినాడకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తణుకు పట్టణ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. సుమారు 5 టన్నుల రేషన్ బియాన్ని, గూడ్స్ వ్యాన్ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. రేషన్ బియ్యాన్ని తణుకు 8వ వార్డుకు చెందిన పూడి శంకర్ అని స్థానికులు చెబుతున్నారు. దీనిపై సివిల్ సప్లై డిప్యూటీ తహాశీల్దార్ డి.సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా రేషన్ బియ్యం అవునో కాదో నిర్ధారణ కోసం భీమవరంలోని డిఎం కార్యాలయానికి శాంపిల్స్ పంపుతున్నామని తెలిపారు.

అఫిడవిట్లు గడువులోపు దాఖలు చేయాలి

ఆచంట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అఫిడవిట్ ఆన్లైన్లో సమర్పించినంత మాత్రాన నామినేషన్ సమర్పించినట్లు కాదని, దాని హార్డ్ కాపీని నోటరైజ్ చేయించి నిర్ణీత గడువు దాఖలు చేయాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు అన్నారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అభ్యర్థుల అఫిడవిట్లపై (ఫామ్-26)ని ఫైల్ చేసుకునేందుకు మార్గదర్శకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థుల మొబైల్ నంబరు, ఇ మెయిల్ అడ్రస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పాస్వర్డ్ రహస్యంగా ఉంచుకోవడం ద్వారా వారి అకౌంట్లలోకి ఇతరులెవరూ ప్రవేశించకుండా వివరాలను మార్చకుండా భద్రత ఉంటుందన్నారు. అఫిడవిట్లో ఫామ్ 26 ప్రకారం అన్ని కాలమ్స్ను పూర్తి చేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పూర్తి చేసిన అప్లికేషన్లో అన్ని వివరాలు సరిగా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ సదుపాయాన్ని ఎన్ఐసి డేటా సెంటర్, నేషనల్ సెక్యూరిటీ డిపాజిటర్ లిమిటెడ్ ద్వారా కల్పిస్తున్నామన్నారు. ఆన్లైన్ ఫైలింగ్కు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్లు ఐపి శెట్టి, కోట లక్ష్మీకళ్యాణి, రోహిణీదేవి పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'ని నీరుగార్చే యత్నం : వ్యకాస

ప్రజాశక్తి - పోడూరు

పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నాలు చేస్తోందని, కూలీలంతా రానున్న రోజుల్లో తిప్పి కొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, మండల కార్యదర్శి మూడే మోజేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని తూర్పు పాలెం పంట కాలువలో పనిచేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, మోజేస్ మాట్లాడుతూ పంటకాలువలు, మురుగు కాలువల్లో మద్యం షాపుల్లో తాగేసిన ఖాళీ బాటిళ్లను వేయడంతో కూలీల అరి కాళ్లకు గాయాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వారు విష సర్పాలు, విషపు ఈగలు బారిన పడుతున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పంట, మురుగు కాలువల్లో పని చేయించొద్దని జిల్లాలో ఇచ్చిన ఆదేశాలు తిరిగి చేయించమని ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్, పీడీకి కూలీల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూలీలంతా ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మూడే రాము, కర్ని శివాజీ, పొలుమూరి భూలక్ష్మి, తాటిపర్తి పుష్పరత్నం, మామిడిశెట్టి శివన్నారాయణ, బొక్కా వెంకట్రావు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జక్కంశెట్టి సత్యనారాయణ

పదవి మరింత బాధ్యత పెంచింది

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - నరసాపురం

రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు అన్నారు. టిడిపి నరసాపురం సీనియర్ నాయకులు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడుకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమించడం పట్ల నరసాపురం టిడిపి నాయకులు ఆయన నివాసానికి చేరుకుని సందడి చేశారు. పట్టణంలోని బుధవారం కొవ్వలి స్వగృహం వద్ద అభిమానులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కొవ్వలికి గజమాల వేసి అభిమానులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషి చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకాన్ని నిలబెట్టుకుని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో చినమిల్లి సత్యనారాయణ, గునిశెట్టి రామకృష్ణ, నిమ్మకాయల బాబ్జి, సంకు భాస్కర్ నాయుడు, బర్రె మురళి పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక 11వ వార్డు అమ్మకాలనీలో తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు ఎరుబండి సతీష్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. జనసేన అభ్యర్థి బోలిశెట్టి శ్రీనివాస్, టిడిపి పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుమల రావు, రామకృష్ణ, యస్వంత్, ఆర్కె మల్లిక్, హాజీ, కిలాడి సాయి పాల్గొన్నారు.

పురపాలక సంఘానికి రూ.82.61 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - నరసాపురం

మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మార్కెట్ వేలంపాటలో పురపాలక సంఘానికి రూ.82.61 లక్షల ఆదాయం వచ్చింది. మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన వేలం పాటలో ఆరుగురు పాటదారులు పాల్గొన్నారు. ప్రారంభ ధర రూ.62 లక్షలుగా నిర్ణయించారు. పాటలో చిట్టూరి రామకృష్ణ రూ.82,51,000, భూపతి వెంకట నరేష్ రూ.82,60,000, రమణపూడి వెంకట నాగేశ్వరప్రసాద్ రూ.82,61,000 హెచ్చు పాటపాడి వేలంపాట దక్కించుకున్నారు.

ప్రజా సంక్షేమమే జగన్ ధ్యేయం : ఎంఎల్ఎలు

ప్రజాశక్తి - మొగల్తూరు

రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు పంచాయతీ పరిధి కన్నాయిగూడెంలో బుధవారం ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. సత్రవపాలెం, అగ్రహారం, మెయిన్ రోడ్డు, వర్ధమాన వారి వీధి, బోణం వారి వీధి, ముక్క వారి వీధి, శివాలయం వీధి, అబ్రహం వారి పేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచి పడవల మేరి సత్యనారాయణ, ఎంబిసి ఛైర్మన్ పెంద్ర వీరన్న, జెడ్పిటిసి సభ్యులు తిరుమల బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు పాల్గొన్నారు.

ఆచంట:మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎంఎల్ఎ రంగనాథరాజు అన్నారు. బుధవారం పెనుమంచిలిలో ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్కే దక్కుతుందన్నారు. నమ్మిన వారిని మోసం చేయడంలో చంద్రబాబు ఘనుడన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచులు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : నియోజకవర్గ ప్రజలకు సేవలందించడంలో తాను కార్మికునిగా పనిచేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. చినఅమిరంలో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2004 నుండి 2009 వరకూ, 2019 నుండి నేటి వరకూ భీమవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు ల్యాండ్ మార్క్గా ప్రజలకు కనిపిస్తున్నాయన్నారు. తాడేరు రోడ్డులో 82 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని అన్నారు. 700 వరకూ వ్యక్తిగత గృహాలను నిర్మించినట్లు తెలిపారు. ఐదేళ్లలో భీమవరం నియోజకవర్గంలో 15 వేల మందికిపైగా పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చామన్నారు. భీమవరంలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంఎల్ఎ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల సత్యనారాయణ రాజు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు పాల్గొన్నారు.

సామాన్యుడిని కాదు అసామాన్యుడను : శ్రీనివాస్ వర్మ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తనను బిజెపి నరసాపురం ఎంపీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించడంపై కొందరు సామాన్యుడిగా ఆరోపిస్తూ పత్రికల్లో వార్తలు రాశారని అయితే తాను సామాన్యుడిని కాదని అసామాన్యుడిని భూపతిరాజు శ్రీనివాస్ (బిజెపి వర్మ) అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ ఢిల్లీ నుండి బుధవారం భీమవరం చేరుకున్నారు. ఈ మేరకు ఆకివీడు నుండి భీమవరం ర్యాలీగా వచ్చి ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, జిల్లా కార్యదర్శి కోమటి రవి పాల్గొన్నారు.

టెండరు ప్రకటన

ఏలూరు జిల్లా, చాట్రాయి మండలంలోని పోతనపల్లి గ్రామపంచాయతీలో ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 సంవత్సరము అనగా ఒక సంవత్సర కాలము (1) మంచినీటి సరఫరా కొరకు-1 వ్యక్తి, (2) పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు-1 వ్యక్తి కావలెను. కావున తెలియపరచటమైనది. ఈనెల అనగా ది. 30-03-2024 తేదీన గ్రామపంచాయతీ కార్యాలయము నందు ఎంపిక నిర్వహించబడును. ప్రభుత్వం వారు ఇచ్చు జీతమునకు అంగీకకరమైన వ్యక్తులను ఎంపిక చేయబడును.

ఇట్లు: **గ్రామపంచాయతీ కార్యాలయము, పోతనపల్లి**
చాట్రాయి మండలం, ఏలూరు జిల్లా

టెండరు ప్రకటన

ఏలూరు జిల్లా, చాట్రాయి మండలంలోని బూరుగుగూడెం గ్రామపంచాయతీలో ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 సంవత్సరము అనగా ఒక సంవత్సర కాలము (1) మంచినీటి సరఫరా కొరకు-1 వ్యక్తి, (2) పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకు-1 వ్యక్తి కావలెను. కావున తెలియపరచటమైనది. ఈనెల అనగా ది. 30-03-2024 తేదీన గ్రామపంచాయతీ కార్యాలయము నందు ఎంపిక నిర్వహించబడును. ప్రభుత్వం వారు ఇచ్చు జీతమునకు అంగీకకరమైన వ్యక్తులను ఎంపిక చేయబడును.

ఇట్లు: **గ్రామపంచాయతీ కార్యాలయము, బూరుగుగూడెం**
చాట్రాయి మండలం, ఏలూరు జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, చినమిల్లిపాడు

టెండరు నోటీసు

రి.క. నెం./2024 — తేది.27-3-2024

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, చినమిల్లిపాడు గ్రామపంచాయితీకి 2024-2025 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2024 నుండి 31-3-2025 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 30-03-2024 సంవత్సరము తేదీన సాయంత్రం 3-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 3 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **బి.సతీష్** (ఇన్ఛార్జ్), పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, చినమిల్లిపాడు
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

ప్రలోభాలకు లొంగొద్దు : నోడల్ అధికారి

ప్రజాశక్తి - నరసాపురం

ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని జిల్లా స్వీప్ నోడల్ అధికారి జిసిహెచ్.ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్టిసి బస్టాండ్, సూర్య జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ఓటర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆర్టిసి సిబ్బంది, ప్రయాణికులతో స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు వేయాన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, ఎంపిడిఒ పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి - నరసాపురం

జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై వేములదీవి, బియ్యపుతిప్పకు చెందిన పలువురు వైసిపి నేతలు జనసేన నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ సమక్షంలో జనసేనలో చేరారు. వారికి నాయకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉగాది పురస్కారాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం

కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల, ఉగాది పురస్కారాల ఆహ్వాన పత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి పండుగ ఉగాది అని, అందరూ సుఖ సంతోషాలతో మెలగాలని అన్నారు. ఉగాది వేడుకలను పురస్కరించుకుని పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు కడలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఏలూరు
ఓ.యస్. నెం. 151/2021

బిట్వీన్:
విన్నకోట శివ నారాయణరావు -వాది
మరియు
మాకే అమ్మాజీ -ప్రతివాది

వాది దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల దావాలో ప్రతివాది అయిన మాకే అమ్మాజీ, D/o. సహదేవ్ మాకే, డో.నెం. 2-2-48, రామాలయం వెనుక, వంగాయగూడెం, ఏలూరు, ఏలూరు జిల్లా వారికి పై నెంబరు గల పిటీషనులో ది. **03-04-2024వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవచ్చును. లేని ఎడల సదరు దావా తమ పరోక్షమున విచారణ జరుగునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

మల్లెల శ్రీ గోపాలకృష్ణ
అడ్వకేట్
ఏలూరు — పోణంగి రోడ్డు, దక్షిణపు వీధి,
26-3-2024 — ఏలూరు


ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు

తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయ్యాక ఆయా పదవులకు ఒక్కొక్కరే బరిలో ఉండడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. అధ్యక్షులుగా దూలం వెంకట విజయకుమార్, ఉపాధ్యక్షులుగా కంకట శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మల్లిడి గీతా రెడ్డి ఎన్నికయ్యారు. ఇసి మెంబర్లుగా ఏడుగురు ఏకగ్రీవమయ్యారు. స్పోర్ట్స్ అండ్ కల్చర్ కార్యదర్శిగా నయనాల నారాయణస్వామి, జాయింట్ కార్యదర్శిగా ఇ.ఫరోద్ బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు పీతల సుధాకరరావు, పుట్టా వేణుగోపాల చౌదరి, మరపట్ల అజయ్ గుత్తికొండ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఏలూరు
ఐ.ఎ. నెం. 150/2021
ఓ.యస్. నెం. 151/2021

బిట్వీన్:
విన్నకోట శివ నారాయణరావు -వాది
మరియు
మాకే అమ్మాజీ -ప్రతివాది

పిటిషనరు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల పిటిషన్లో రెస్పాండెంటు అయిన మాకే అమ్మాజీ, తండ్రి: సహదేవ్ మాకే, డో.నెం. 2-2-48, రామాలయం వెనుక, వంగాయగూడెం, ఏలూరు, ఏలూరు జిల్లా వారికి పై నెంబరు గల పిటీషనులో ది. **03-04-2024వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకోవచ్చును. లేని ఎడల సదరు పిటీషను ఏకపక్షముగా తీర్మాన చేయుదురని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

మల్లెల శ్రీ గోపాలకృష్ణ
అడ్వకేట్
ఏలూరు — పోణంగి రోడ్డు, దక్షిణపు వీధి,
26-3-2024 — ఏలూరు

ఘనంగా రామ్చరణ్ పుట్టినరోజు

ప్రజాశక్తి - నరసాపురం

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం చిట్టవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంజనా పుత్ర చిరంజీవి యువసేన ఆధ్వర్యంలో చిరంజీవి ఉచిత వృత్తి పనుల శిక్షణా కేంద్రం వద్ద విద్యార్థుల నడుమ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడారు. కార్యక్రమంలో అభిమానులు కోపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, సిద్ధాపురం

టెండరు నోటీసు

రి.క. నెం./2024 — తేది.27-3-2024

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, సిద్ధాపురం గ్రామపంచాయితీకి 2024-2025 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2024 నుండి 31-3-2025 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 30-03-2024 సంవత్సరము తేదీన సాయంత్రం 3-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 3 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **బి.సతీష్** (ఇన్ఛార్జ్), పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, సిద్ధాపురం
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, కాళింగగూడెం

టెండరు నోటీసు

రి.క. నెం./2024 — తేది.27-3-2024

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, కాళింగగూడెం గ్రామపంచాయితీకి 2024-2025 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2024 నుండి 31-3-2025 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 30-03-2024 సంవత్సరము తేదీన సాయంత్రం 3-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 3 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **బి.సతీష్** (ఇన్ఛార్జ్), పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, కాళింగగూడెం
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా